# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 301 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 10-12 -2024 | వెల : .రూ. 5.00





## చెన్నమనేని రమేశ్ జర్మన్ పౌరుడే..

- తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు
- చెన్నమనేనికి రూ.30 లక్షల జరిమానా విధింపు

హైదరాబాద్,డిసెంబర్ 09 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వేములవాడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత చెన్నమనేని రమేశ్ కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రమేశ్ జర్మన్ పౌరుడేనని హైకోర్టు నిర్ధారించింది. పౌరసత్వం కేసులో దాఖలైన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. -మిగతా 2 లో



## తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

### 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు

హైదరాబాద్,

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 గ్రూప్-2 హాల్ టిక్కెట్లు విడుదల అయ్యాయి. డిసెంబర్ 9 నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. గ్రూప్ -2 పరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ ద్వారా అడ్మిట్ కార్డును -మిగతా 2 లో



## మళ్లీ రాజ్యసభకు ఆర్.కృష్ణయ్య

- రాజ్యసభకు నామినేటెడ్ చేసిన బీజేపీ పార్టీ

హైదరాబాద్, డిసెంబర్ 09 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

బీసీ ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణయ్యకు మళ్లీ రాజ్యసభ పదవి వరించింది. భారతీయ జనతా పార్టీ ఆర్ కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజ్యసభకు నామినేట్ చేసింది. ఈ క్రమంలో ఆర్ కృష్ణయ్య మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మళ్లీ రాజ్యసభ పదవి వరించడంతో ఆర్ కృష్ణయ్యకు బీసీ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. -మిగతా 3 లో



## ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా

# తెలంగాణ తల్లి

- తల్లికి కిరీటం ఉంటుందని ఎక్కడా చూడలేదు
- సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మల స్ఫూర్తి
- అందరితో చర్చించి.. తల్లి విగ్రహానికి రూపకల్పన
- రాజకీయాలు మాని విగ్రహావిష్కరణలో పాల్గొనాలి
- ఇకనుంచి డిసెంబర్ 9ననే తెలంగాణ ఆవిర్భావం
- తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ 9న జరిగింది
- తెలంగాణ అంటే ఒక్క కుటుంబ వ్యవహారం కాదు
- తెలంగాణ కోసం ఎందరో పోరాటాలు.. మరెందరో ఆత్మబలిదానాలు
- అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 09 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2009లో అదే రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. -మిగతా 2 లో



## అదానీ ఫొటోలతో రాహుల్ నిరసన

### పార్లమెంట్ ఎదుట ఎంపీల ఆందోళన

న్యూఢిల్లీ,

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అదానీ వ్యవహారంపై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా విపక్ష ఎంపీలంతా నిరసనకు దిగారు. -మిగతా 2 లో




## తెలంగాణ ప్రజల ఆకాంక్షలే మాకు ముఖ్యం

- ఎక్కడైనా తల్లికి కిరీటం ఉంటుందా
- తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ
- విగ్రహ ఏర్పాటు, రూపకల్పనపై అసెంబ్లీలో మంత్రుల వివరణ

హైదరాబాద్,డిసెంబర్ 09 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాన తల్లి రూపం, విగ్రహ ఏర్పాటుపై సిఎం రేంవత్ రెడ్డి చేసిన ప్రకటనపై అసెంబ్లీలో వాడీవేడీ చర్చ సాగింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రులు అన్నారు. సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ..ఇది తెలంగాణ రాష్ట్ర ప్రకటన రోజు.. నాలుగు కోట్ల ప్రజల కోరిక తీరిన రోజు అని అభివర్ణించారు. ఈ విషయాన్ని సభలో ప్రతిపక్ష నేత గతంలో స్వయంగా -మిగతా 2 లో

## కెనడా, మెక్సికోలకు ట్రంప్ చురకలు



- రాయితీలు ఎందుకు ఇవ్వాలని దెప్పి పొడుపు
- దాని బదులు అమెరికాలె చేరాలని సూచన

వాషింగ్టన్,డిసెంబర్ 09 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

అధికారం చేపట్టడానికి మరికొద్ది రోజుల ముందే ట్రంప్ తన మనోభావాలను, చర్యలను మెల్లగా బయటపెడుతున్నారు. -మిగతా 2 లో

## అదానీ, రేవంత్

# భాయ్ భాయ్..



- అసెంబ్లీ గేటు వద్ద టీషర్ట్ లొల్లి!
- బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు
- పోలీసులను నిలదీసిన కేటీఆర్
- కేటీఆర్ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

హైదరాబాద్,డిసెంబర్ 09 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద టీ షర్ట్స్ లొల్లి జరిగింది. అదానీ రేవంత్ భాయ్ భాయ్ అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. అదానీ, రేవంత్ ఫొటోలు ఉన్న టీ షర్టులను ధరించి అసెంబ్లికి రావడంతో.. బీఆర్ఎస్ సభ్యులను గేటు వద్దే అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీ గేటువద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ధర్నా చేశారు. అటు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, -మిగతా 2 లో

# ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి

(మొదటి తరువాయి)

శాసనసభ సమావేశాల ప్రారంభంలో ఆయన సభలో తెలంగాణ ఏర్పాటు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై మాట్లాడారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. సోనియా లేకుంటే తెలంగాణ ఏర్పాటు అయ్యేదా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని చెప్పారు. 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అన్న దాశరథి మాటలు నిత్యసత్యమని పేర్కొన్నారు అందుకే ఇకముందు డిసెంబర్ 9న తెలంగాణ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఉదయం 10:30 గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది..ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు.'సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే అని చెప్పారు. అస్తిత్వానికి మూలం సంస్కృతి.. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని వివరించారు. 'స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి అని,. తెలంగాణ జాతి భావనకు జీవం పోసింది. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధన వైపు నడిపిందని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి స్వరూపానికి అధికారిక గుర్తింపు లేదు. ప్రజాపోరాటాలకు ఊపిరి పోసుకున్న మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయించాం.సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ తల్లి అంటే భావన మాత్రమే కాదు.. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ప్రజల మనోఫలకాల్లో నిలిచిన రూపాన్ని సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించుకుంటున్నాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశాం అని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతు లను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో తీర్చిదిద్దాం. గుండుపూస లు, హారం, ముక్కుపుడకను పొందుపర్చాం. ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశాం. సంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు ఆ తల్లి చేతిలో కనిపించేలా ఏర్పాటు చేశాం. చరిత్రకు దర్పణంగా నిలుచున్న విగ్రహాన్ని రూపొందించాం. ఉద్యమాలు, ఆత్మ బలిదానాలకు సంకేతంగా పీఠంలో పిడికళ్లను పొందుపరిచాం' అని రేవంత్‌రెడ్డి వివరించారు. 'తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసింది. ఓయూ, కేయూ కీలక భూమిక పోషించాయి. సామాజిక బాధ్యతతో విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. శ్రీకాంతాచారి వంటి చాలా మంది విద్యార్థులు అమరులయ్యారు. ఉద్యమాన్ని గౌరవించి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది. అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రతిరూపమే అధికారికంగా లేదు. అందరితో చర్చించి తెలంగాణ తల్లి రూపంపై నిర్ణయం తీసుకున్నాం. దేవతలా ఉండాలా లేక మన ఇంట్లో తల్లిలా ఉండాలా అనే చర్చ జరిగింది. తల్లి ప్రతిరూపమే పెట్టుకోవాలనే అభిప్రాయం వచ్చింది. అందుకే ఈ రోజు బహుజన తల్లిని ఆవిష్కరిస్తున్నాం. కొందరికి ఇది నచ్చలేదు. ఒక కుటుంబం, ఒక వ్యక్తి తెలంగాణ అనే భావన మంచిది కాదు. ఈ ఒక్కరోజు రాజకీయాలు పక్కన పెడదాం. రేపటి నుంచి రాజకీయ అంశాలు ప్రస్తావిద్దాం. సాయంత్రం 6గంటల ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు బీఆర్ఎస్ అధినేత,. మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కమ్యూనిస్టు నేతలను ఆహ్వానిస్తున్నాం. అందరూ విగ్రహావిష్కరణకు హాజరు కావాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

# అదానీ ఫొటోలతో రాహుల్ నిరసన

(మొదటి తరువాయి)

ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అయితే, ఈ నిరసనలకు తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు హాజరుకాలేదు. కాగా, కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. ముఖ్యంగా శివసేన (యూబీటీ), టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీలు శనివారం మమత చేసిన ప్రకటనపై స్పందించాయి. పరోక్షంగా ఆమెకు మద్దతు తెలిపి, కూటమిలో నాయకత్వ మార్పు చేపట్టాలన్న సంకేతాలు ఇచ్చాయి. దానికి తోడు ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కూటమి పరాజయం, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఒకే అంశం(అదానీ అవినీతి)పై కాంగ్రెస్ కేంద్రాన్ని నిలదీయడం, అధికార పార్టీ సభను వాయిదా వేయడం తదితర అంశాలు కూటమిలోని మిగతా పార్టీలకు ఏమాత్రం రుచించడం లేదు. దీంతో కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్‌ను తప్పించాలని కొన్ని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి.

# అదానీ, రేవంత్ భాయ్ భాయ్..

(మొదటి తరువాయి)

ఎమ్మెల్సీలను అరెస్ట్ చేసి.. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 'ఢిల్లీలో అదానితో కుస్తీ.. గల్లీలో దోస్తీనా. రేవంత్ రెడ్డి ఎంత చెప్పినా వినడం లేదు. అందుకే టీషర్టులు ధరించి అసెంబ్లీలో నిరసన వ్యక్తం చేయబోతున్నాం. తెలంగాణ తల్లి మాది. కాంగ్రెస్ తల్లి మీది. బతకమ్మ తీసి.. చేయి గుర్తు పెడతారా' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం పట్ల.. హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆదానీ దొంగ అని, అవినీతి చేసిండని రాహుల్ గాంధీ తిడితే.. రేవంత్ రెడ్డి ఇక్కడ చీకటి ఒప్పందాలు చేసుకుంటడు. అలయ్ బలయ్ చేసుకుంటడు. ఆదానీతో వేలకోట్ల రూపాయలు ఒప్పందాలు చేసుకుంటడు. ఇదెక్కడి న్యాయం' హరీష్ ప్రశ్నించారు. 'వివిధ మార్గాల్లో ప్రతిపక్షాలు నిరసనలు తెలియచేస్తుంటాయి. అడ్డుకోవడం దుర్మార్గం. అక్రమ సంబంధాలు, చీకటి ఒప్పందాలు బయట పడుతాయని ప్రతిపక్షాన్ని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నారు. సభ ఏకపక్షంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారు. ఆదానీతో చీకటి ఒప్పందం బయటపడిందని, మేము ప్రశ్నిస్తామని భయపడుతున్నరు. మమ్మల్ని సభలోకి రాకుండా ఎందుకు ఆపుతున్నావు రేవంత్ రెడ్డి? పార్లమెంట్ లో రాహుల్, ప్రియాంకలు ఆదానీ, మోదీ భాయి భాయి అనే స్లోగన్స్‌తో టీషర్ట్స్ వేసుకున్నరు. మేము ఇక్కడ అదే విధంగా మీ చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తే తప్పేంటి.. నువ్వు తప్పు చేసినవు కాబట్టే నీకు భయం' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. దీంతో అసెంబ్లీ గేటు-2 వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. రేవంత్, అదానీతో కూడిన టీషర్టు ధరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొన్నది. ఈ నేపథ్యంలో పోలీసుల అధికారులను కేటీఆర్ నిలదీశారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ క్రమంలో కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సబితా ఇంద్రారెడ్డితోపాటు పార్టీ ప్రజాప్రతినిధులు అరెస్టు చేసి పోలీసు వ్యానుల్లో అక్కడి నుంచి తరలించారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలే

# మాకు ముఖ్యం

(మొదటి తరువాయి)

ప్రకటించారని గుర్తుచేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్లలో నీళ్లు, నిధులు, నియామకాలు ఏమీ రాలేదని చెప్పారు. అమ్మలాంటి తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకుంటున్న ఈరోజు.. సభకు వచ్చి శుభాకాంక్షలు చెప్పేది పోయి.. బయట నిరసనలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. వారికి తెలంగాణపై ప్రేమ లేదని, సొంత ఎజెండాతో పనిచేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ తల్లి అంటే దేవతలా కాదు- మన ఇంట్లో అమ్మలా ఉండాలని తెలిపారు. తెలంగాణ తల్లి రూపంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదని మంత్రి కోమటి రెడ్డి అన్నారు. తెలంగాణ రాదనుకున్న సమయంలో నాలుగుకోట్లు మంది ప్రజల ఆకాంక్ష నెరవేర్చి తల్లి సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు చరిత్రలో నిలిచి పోయిన రోజు అన్నారు. మా ముద్దు బిడ్డ శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తాలో కాల్చుకుని జై తెలంగాణ అనే నినాదంతో నాలుగు రోజులు మృత్యువుతో పోరాటం చేసి మృతి చెందాడని అసెంబ్లీలో గుర్తు చేసుకున్నారు. ఇవాళ చరిత్రలో నిలిచిపోయే రోజు.. మన ఆస్తిత్వనికి ప్రతికలైన వ్యవసాయం చేసుకునే తల్లిని ఇవ్వాల తెలంగాణ తల్లి రూపంలో గౌరవించుకునే సందర్భం అని మంత్రి అన్నారు. నాకు తెలంగాణ అంటే ఎక్కడ లేని అభిమానం అందుకే 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశా అన్నారు. 3 సంవత్సరాలు మంత్రి పదవిని అనుభవించే అవకాశం ఉన్న రాజీనామా చేసిన తర్వాత మళ్ళీ అటు వైపు చూడలే అన్నారు. మిలియన్ మార్చ్ లో రబ్బర్ బు÷-లలెట్స్ తగిలినా వెనక్కి తగ్గలేదన్నారు. ఇన్ని చేసిన తర్వాత కూడా రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాదు.. మన తల్లిలాంటి తల్లి లేకుండా కిరీటాలతో, వజ్ర వైడుర్యాలతో ఉన్న తల్లిని తీస్తారా అని కామెంట్స్ బాధాకరం అన్నారు. తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాగో, మన పల్లెటూరి తల్లిలాగో ఉంటుందని భావిస్తే.. ఇదేంటి ఇలా ఉందనిపించిందన్నారు. మన పోరాటాలు, ఉద్యమాలు, శ్రమజీవులకు ప్రతీకలైన వ్యవసాయం చేసుకునే మన తల్లిలాగ ఉండాలని ఇవ్వాల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన తెలంగాణ తల్లిని ఆవిష్కరించిందని తెలిపారు. తెలంగాణ అంటే ఆత్మగౌరవం, స్వేచ్ఛా, చైతన్యం.. కానీ, గత పదేండ్లలో జరిగిన సంఘటనలు మనకు మాయని మచ్చల్లా వెంటాడుతున్నయన్నారు.

# చెన్నమనేని రమేశ్ జర్మన్ పౌరుడే..

(మొదటి తరువాయి)

ఈ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ కు రూ. 30 లక్షల జరిమానా విధించింది. రూ. 25 లక్షలు ప్రస్తుత ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు చెల్లించాలని, మరో రూ. 5 లక్షలు హైకోర్టు న్యాయసేవాధికార సంస్థకు చెల్లించాలని ధర్మాసనం ఆదేశించింది. నెలలోపు జరిమానా చెల్లించాలని స్పష్టం చేసింది.చెన్నమనేని జర్మనీ పౌరుడిగా ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచారని కోర్టు తీర్పు ఇచ్చింది. తప్పుడు పత్రాలతో గత 15 ఏళ్లుగా కోర్టును తప్పుదోవ పట్టించారని వ్యాఖ్యానించింది. తప్పుడు సమాచారంతో చెన్నమనేని రమేశ్ ఎన్నికల్లో పోటీ చేశారని కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న ఆది శ్రీనివాస్ గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రమేశ్ వేములవాడ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు గెలుపొందారు. 2009లో తెలుగుదేశం పార్టీ నుంచి, ఆ తర్వాత ఉపఎన్నికతో కలిపి 2010 నుంచి 2018 వరకు మూడుసార్లు విజయం సాధించారు. చట్టం ప్రకారం భారతీయ పౌరులు కాని వారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు లేదా ఓటు వేసేందుకు అవకాశం లేదు. మాజీ ఎమ్మెల్యే రమేశ్ జర్మన్ పాస్‌పోర్ట్‌ను కలిగి ఉన్నారని, అది 2023 వరకు చెల్లుబాటులో ఉందని 2020లో కేంద్రం తెలంగాణ హైకోర్టుకు తెలియజేసింది. అయితే రమేశ్ తన దరఖాస్తులో వాస్తవాలను దాచిపెట్టిన కారణంగా భారతీయ పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. రమేశ్ తప్పుడు పత్రాలతో భారత ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించారని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ హైకోర్టుకు తెలిపింది. హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలను సవాల్ చేస్తూ రమేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జర్మన్ పాస్‌పోర్ట్ సరెండర్‌కు సంబంధించిన వివరాలను, జర్మన్ పౌరసత్వాన్ని వదులుకున్నట్లు రుజువు చేస్తూ అఫిడవిట్‌ను దాఖలు చేయమని హైకోర్టు రమేశ్ ను ఆదేశించింది. ఈ కారణంతో 2013లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రమేశ్ ఉపఎన్నిక విజయాన్ని రద్దు చేసింది. దీంతో రమేశ్ సుప్రీం కోర్టును ఆశ్రయించి స్టే విధించింది. స్టే అమల్లో ఉండగానే 2014, 2018 ఎన్నికల్లో చెన్నమనేని ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు.

# తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

(మొదటి తరువాయి)

డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో గుర్తించిన 1368 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. గ్రూప్-2 సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరీక్ష ఉదయం సెషన్లో ఉదయం సెషన్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, పేపర్-3, సాయంత్రం సెషన్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, పేపర్-4 నిర్వహిస్తారు.గ్రూప్ 2 పరీక్షల ఉదయం సెషన్‌లో పరీక్షలు ఉదయం 08:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ కోసం మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్ కు ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తారు మరియు గేట్లు మూసివేసిన తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థిని అనుమతించరు. మొదటి సెషన్ పరీక్షకు ఉపయోగించిన డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్లకు ఉపయోగించేలా అభ్యర్థులు చూసుకోవాలి. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్ టికెట్ భద్రపరుచుకోవాలి. అవసరమైనప్పుడు వాటిని ఉత్పత్తి చేయాలి. తరువాత డూప్లికేట్ హాల్ టికెట్ జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది.

# కెనడా, మెక్సికోలకు ట్రంప్ చురకలు

(మొదటి తరువాయి)

కెనడా, మెక్సికోలు అమెరికాలో విలీనం కావడం మంచిదని సూచిస్తున్నారు. పొరుగు దేశాలు పొందుతున్న రాయితీలపై అమెరికాకు కాబోయే నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పైవిధంగా స్పందించారు. కెనడా, మెక్సికో దేశాలకు భారీఎత్తున రాయితీలు ఇవ్వడం కంటే ఆ రెండు అమెరికా రాష్ట్రాలతే సరిపోతుందని వ్యాఖ్యానించారు. ఈమేరకు ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై ఆయన మాట్లాడారు. 'కెనడాకు ఏటా 100 బిలియన్ డాలర్లకు పైగా రాయితీలు కల్పిస్తున్నాం. ఇక, మెక్సికోకు 300 బిలియన్ డాలర్ల సబ్సిడీ ఇస్తున్నాం. ఎందుకు ఆ దేశాలకు మనం రాయితీలు ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. దానికంటే ఆ రెండు దేశాలు అమెరికాలో విలీనమైతేనే మంచిదని ట్రంప్ వ్యాఖ్యానించారు. అక్రమ వలసదారులను కట్టడి చేయకపోతే కెనడా, మెక్సికో దిగుమతులపై భారీ సుంకాలు విధిస్తానని కాబోయే అధ్యక్షుడు ఇదివరకే హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఇటీవల కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఫ్లోరిడాకు వచ్చి ట్రంప్‌తో సమావేశమయ్యారు. ఆ సమయంలో టారిఫ్‌లు, సబ్సిడీల అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణా కట్టడి చేయడంలో విఫలమైతే కెనడా.. అమెరికా 51వ రాష్ట్రంగా చేరాలని ఆయన ట్రూడోకు చురకలు అంటించినట్లు వార్తలు వచ్చాయి.

# మళ్లీ రాజ్యసభకుఆర్.కృష్ణయ్య

(మొదటి తరువాయి)



వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన కృష్ణయ్య తన పదవీకాలం మరో నాలుగేండ్లపాటు ఉండగానే తన పదవికి ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఇక 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. అనేక బీసీ ఉద్యమాలకు నాయకత్వం వహించారు. బీసీల రిజర్వేషన్లు, వారి అభివృద్ధి కోసం అనేక పోరాటాలు నిర్వహించారు.

# షాద్ నగర్ ప్రముఖ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి ఇక లేరు

-వీరేందర్ రెడ్డి కుమారుడు శ్రవణ్ రెడ్డి, కోడలు మాజీ జెడ్పీటిసి విశాల
-ఈమధ్య కాలంలోనే స్పాంజ్ పరిశ్రమపై హైకోర్టులో విజయం సాధించిన న్యాయవాదిగా గుర్తింపు
-న్యాయవాద వృత్తిలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం



**కేశంపేట,డిసెంబర్ 09(నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** తాండ్ర వీరేందర్ రెడ్డి, న్యాయవాద వృత్తిలో ఆయన ఒక చిరస్మరణీయ న్యాయవాది, రాజకీయాలలో కూడా ఆయన తనకంటూ ఒక ప్రత్యేక పేరును సంపాదించుకున్న వ్యక్తి. ఈరోజు ఆయన లేరన్న విషయం ఆయన కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. రాజకీయాలలో కూడా ఆయన తనకంటూ ఒక ప్రత్యేకతను సాధించుకున్నారు. ఈ మధ్యకాలంలో ఆయన ఒక స్పాంజ్ ఐరన్ పరిశ్రమపై హైకోర్టులో కేసు వేసి దానిపై విజయం సాధించడం, ఆ విషయంపై ప్రస్తుత షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా ఆయనను అభినందించడానికి ఆయన ఇంటికి వెళ్లడం, ఆ విషయం పత్రికలలో రావడం మనందరికీ తెలిసిందే. న్యాయవాద వృత్తికి సంబంధించి వృత్తిపరంగా ఆయన ఏనాడు అదిరింది లేదు బెదిరింది లేదు, తన క్లైంట్లకు న్యాయం చేయడమే ఆయన లక్ష్యం. ఆయన రాజకీయ వారసురాలిగా, ఆయన కుమారుడైన శ్రవణ్ రెడ్డి సతీమణి విశాల శ్రవణ్ రెడ్డి మాజీ జెడ్పీటిసి గా కేశంపేట మండలంలో ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించారనే విషయం అందరికీ తెలిసిందే. ఆయన అనారోగ్య పరిస్థితులలో ఈరోజు చనిపోవడం చాలా విషాదకరం. ఇది ఎంతోమంది న్యాయవాదులకు జీర్ణించుకోలేని విషయం. న్యాయవాద వృత్థిలో ఎంతో పేరు గడించిన ఆయన న్యాయవాదులందరి మధ్యన లేకపోవడం చాలా విషాదకరం. ఒకటి రెండుసార్లు ఆయన న్యాయవాద బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా కూడా చేయడం, ప్రెసిడెంట్ గా ఉండి ఎన్నో న్యాయవాద సమస్యలను పరిష్కరించడం ఈరోజు కూడా న్యాయవాదులు చర్చించుకుంటూ ఉంటారు. ఒక లెజెండరీ న్యాయవాదిగా, ఒక ప్రముఖ రాజకీయ నాయకునిగా ఆయన వాటి విలువలు ఎప్పుడు కాపాడుకుంటూ, వకీల్ సాబ్ గా పేరు తెచ్చుకున్న ఆయన ఈరోజు తను చాలించడం చాలా విషాదకరం, ఆయననే నమ్ముకుని ఎంతో మందికి బాధాకరం. ప్రతి మనిషికి పుట్టుక తప్పదు చావు తప్పదు కానీ తనను నమ్ముకున్న ఎంతోమంది మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్న వకీల్ సాబ్ వీరేందర్ రెడ్డి స్మృతులు చిరస్మరణీయం.

# అన్నదానము- మహా దానము

-లయన్స్ జిల్లా ఫస్ట్ వైస్ గవర్నర్ డా.జి.మహేంద్రకుమార్ రెడ్డి.



**కడ్తాల్,డిసెంబర్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్** :లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డి కుమార్తె శ్రీమతి ప్రార్థన రెడ్డి పాశం జన్మదిన సందర్భంగా కడ్తాల్ బస్టాండ్ లో మాజీ జిల్లా గవర్నర్ , మల్టిపుల్ జిల్లా ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ లయన్ జి చెన్నకిషన్ రెడ్డి పర్యవేక్షణలో ఉచిత అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం మీల్స్ ఆన్ వీల్స్ వెహికల్ ద్వారా చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా మొదటి వైస్ గవర్నర్ లయన్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాలలో శ్రేష్టమైన దానం అన్నదానం అని ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఆమనగల్ రెగ్యులర్గా చేయడం చాలా సంతోషమని మల్టిపుల్ జిల్లా ద్వారా సమకూరిన మీల్స్ ఆన్ వీల్స్ వెహికల్ ఈ అన్నదాన కార్యక్రమాల ద్వారా సద్వినియోగం అవుతుందని కొనియాడారు. ఇలా సభ్యులందరూ ముందుకు వచ్చి వారి వారి జన్మదిన వివాహ వార్షికోత్సవం నాడు గాని వారి పిల్లల జన్మదినోత్సవాలలో గాని ఈ మీల్స్ ఆన్ వీల్స్ వెహికల్ ను ఉపయోగించుకొని అన్నార్తులకు విరివిగా అన్నదానాలు చేయాలని కోరారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ క్లబ్ కార్యక్రమాలకు హితోదికంగా ఈ విధంగా సహకరిస్తున్న సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 450 మందికి అన్నదానం చేశారని క్లబ్ పి ఆర్ ఓ ఎం డి పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సభ్యులు తాళ్ల అంజయ్య సింగిల్ విండో చైర్మన్ లయన్ గంప వెంకటేష్ గుప్తా , పీసీసీ సభ్యులు శ్రీనివాస్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య, జూలూరు రమేష్ , గంప శ్రీనివాస్ క్లబ్ సెక్రటరీ మహేష్ , పి ఆర్ ఓ ఎం డి పాషా , బిచ్యా నాయక్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ గారు తెలంగాణ ప్రజల గుండెల్లో ఎల్లప్పుడూ ఉంటుంది






-డిసిసి అధికార ప్రతినిధి - గూడూరు శ్రీనివాస్ రెడ్డి

**కడ్తాల్, నవంబర్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కడ్తాల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో మనకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన మన తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ గారి పుట్టిన రోజును పురస్కరించుకుని స్వరాష్ట్ర ప్రకటనలో తెలంగాణలో జరిగిన చరిత్రాత్మక రోజున కేక్ కట్ చేసి శ్రీమతి సానియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచడం జరిగింది. అనంతరం డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి మరియు నాయకులు మాట్లాడుతు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుని పణంగా పెట్టిన గొప్ప వ్యక్తి అని, అణువణువునా భారతీయతను నింపుకొని ఈ దేశ శ్రేయస్సు కోసం మీరు చేసిన త్యాగాలు, కృషి అద్భుతం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి సోనియా గాంధీ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిందని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి తెలంగాణ ప్రజలు ఆమె రుణం తీర్చుకున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ప్రజామోద్యమైన జనరంజక పాలన కొనసాగుతుందన్నారు. అవినీతి అక్రమాలకు తావులేకుండా ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. సోనియా గాంధీ గారి జన్మదినం రోజున సెక్రటేరియట్ లో నూతన తెలంగాణ తల్లి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి కూడా అభినందనలు తెలపడం జరిగింది. ప్రజల దీవెనలతో తల్లి సోనియమ్మ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించి, తన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి గారికి అభినందనలు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల త్యాగం కష్టంతోనే అధికారంలోకి వచ్చామని వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీకి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలోడిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మ నాయక్, సేవాదళ్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు యాదయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, సీనియర్ నాయకులు బ్రహ్మాచారి, సత్యం యాదవ్, జాంగిర్ అలీ, లక్ష్మణ్ నాయక్, జవహర్ లాల్, ఇక్బాల్ పాషా, అజ్గర్ అలీ, సత్యం, మంకీ శ్రీను, మహేష్, హీరా సింగ్, శేఖర్, జంగయ్య, సత్తయ్య, కడ్తాల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోస్ రవి, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ బాబా, మండల ఉపాధ్యక్షుడు మల్లేష్, టౌన్ అధ్యక్షులు భానుకిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, కరోళ్ళ రమేష్, విజయ్ రాథోడ్, మణికిరణ్, భరత్ యాదవ్, తులసి రామ్, డైరెక్టర్ చందు, రమేష్, సాయి, శ్రీశైలం, కుమార్, మహేష్, సేవ్య, వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.


# యాచారం మండల కేంద్రంలో మాచర్ల బస్సు స్టాప్ ఉంది






**యాచారం,9 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** యాచారం మండలకేంద్రంలోని ప్రభుత్వ స్కూల్ ,ఆసుపత్రి వద్ద మాచర్ల బస్సులు ఆపాలని యాచారం గ్రామానికి చెందిన కేషమోని యాదయ్య గౌడ్ మాచర్ల డిపో మేనేజర్ ని ఫోన్ ద్వారా కోరడం జరిగింది . ఈ సందర్భంగా మాచర్ల డిపో మేనేజర్ స్పందించి యాచారంలోని ప్రభుత్వ హైస్కూల్ ఆస్పత్రి వద్ద ప్రయాణికులను ఎక్కించుకోవాలని మరియు హైదరాబాదు నుండి వచ్చేటప్పుడు ప్రయాణికులు నీ ప్రభుత్వ హైస్కూల్ స్థానంలో దింపాలని మాచర్ల హైదరాబాద్ రూట్ లో పోవు డ్రైవర్ లకు చెప్పిన డిపో మేనేజర్ మరియు మాచర్ల బస్ డిపోలో నోటీసు బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది అని యదయ్య గౌడ్ డిఎం తెలిపారు. ఈ సందర్భంగా యాదయ్య గౌడ్ యాచారం మండలంలో విలేకరులతో మాట్లాడుతూ డిపో మేనేజర్ స్పందించడంతో సంతోషం వ్యక్తం చేశారు . యాచారం మండల కేంద్రం నుండి ఆంధ్ర పోయేవారికి మంచి సౌకర్యం ఉంటుందని అన్నారు . ఈ సందర్భంగా డిపో మేనేజర్ గారికి ధన్యవాదాలు తెలిపారు . ఈ అవకాశం యాచారం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాదయ్య గౌడ్ కోరారు

## ఇర్విన్‌లో టీజీఎస్ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం



**మాడ్గుల్,డిసెంబర్ 09 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మాడ్గుల్ మండలం ఇర్విన్ గ్రామ సమీపంలో సోమవారం తెల్లవారుజామున టీజీఎస్ఆర్టీసీ ఇబ్రహీంపట్నం డిపోకు చెందిన బస్సు ప్రమాదం నుంచి తప్పించుకుంది. బస్సు అదుపుతప్పి చెట్ల పొదల్లోకి దూసుకుపోయింది. డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రమాదం పొగమంచు ప్రభావంతో జరిగింది. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకుండా అందరూ సురక్షితంగా ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కొత్త పాన్ కార్డ్




PAN 2.0 వెర్షన్‌ని ప్రకటించింది. అయితే దీని కోసం మీరు ఏమీ చేయనవసరం లేదు, కొత్త అప్‌డేట్ చేసిన పాన్ కార్డ్‌ని ప్రభుత్వం నేరుగా మీ చిరునామాకు పంపుతుంది.

**జాగ్రత్తగా ఉండండి:**
పాన్ కార్డ్ అప్‌డేట్ కోసం ఎటువంటి ఫోన్, మెసేజ్, మెయిల్‌లకు సమాధానం ఇవ్వవద్దు లేదా ఏదైనా సమాచారం లేదా OTP ఇవ్వవద్దు. జాగ్రత్త వహించండి, సైబర్ మోసాన్ని నివారించండి...?

## రేవంత్, ఆదాని దోస్తీ... కేటీఆర్, హరీష్, సుధీర్ రెడ్డి అరెస్టు





**ఎల్.బి. నగర్, డిసెంబర్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్, ఎల్.బి. నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మరియు ఇతర ఎమ్మెల్యేలు, రేవంత్ మరియు ఆదాని మధ్య దోస్తీపై నిరసన వ్యక్తం చేస్తూ ప్రత్యేక టీ షర్టులు ధరించి అసెంబ్లీలోకి రాకుండా అడ్డుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో, కేటీఆర్ మరియు ఇతర ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేశారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలి

-డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా



కడ్తాల్, డిసెంబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ప్రతి ఒక్కరూ భక్తి భవాన్ని కలిగి ఉండాలని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. సోమవారం కడ్తాల పట్టణంలోని శివాలయంలో అయ్యప్ప స్వామి ఇరుముడి పూజ వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేరళకు చెందిన చందర్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఇరుముడి పూజలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కడ్తాల పట్టణమంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. విజయ్ గురుస్వామి ఇరుముడు కట్టుకొని సన్నిధానం బయలుదేరారు. ఆయనతోపాటు మరో పదకొండు మంది అయ్యప్ప స్వాములు శబరిమల బయలుదేరి వెళ్లినట్టు స్వాములు తెలిపారు. గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములకు భిక్షను డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం సన్నిధానం చేసే స్వాములకు గంప వెంకటేష్ గుప్తా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఎల్లమల్ల సత్యం, భీం స్వామి, జగత్ రెడ్డి, శ్రీకాంత్, శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్ పాసుల అందజేత



యాచారం డిసెంబర్ 09 ( నీలగిరి ఎక్స్ ప్రెస్స్ )

:దివ్యాంగుల సంక్షేమానికి కాంగ్రేస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషిచేస్తుందని యాచారం మండలం మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గున్ గల్ గ్రామానికి చెందిన 80 మంది దివ్యాంగులకు మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి గున్ గల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత బస్ పాసులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాదయ్య, మాజీ డైరెక్టర్ మచ్చ లక్ష్మణ్, సేవాదల్ మండల్ అధ్యక్షులు పూజారి రాకేశ్ కుమార్,మండల్ యూత్ ఉపాధ్యక్షులు గొట్టం మహేష్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మన్నె రాజు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గిరమోని సుధాకర్, చిలుకూరి సత్యనారాయణ, బుర్కి అశోక్,మరియు కాంగ్రేస్ సీనియర్ నాయకులు బుస్సు రఘు రెడ్డి పొడిశెట్టి కృష్ణమూర్తి,ఆవ గిరి,చెంచల మధుసూదన్, కాల్వ రాజు తదితరులు పాల్గొన్నారు.

## షేక్‌పేట లో డివిజన్ అధ్యక్షులు డి.సత్యనారాయణ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.



షేక్‌పేట, డిసెంబర్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

షేక్‌పేట నాలా దగ్గర షేక్‌పేట డివిజన్ అధ్యక్షులు డి.సత్యనారాయణ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి జయంతి వేడుకలు చేసారు. అనంత సత్యనారాయణ మాట్లాడేందుకు సోనియా తల్లి వల్లనే తెలంగాణ వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆఫ్రోజ్, సోనీ, మక్బూల్, స్వరూప, గీతమ్మ, జీవన్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# సోనియా వల్లే తెలంగాణ.... మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి





ఇబ్రహీంపట్నం డిసెంబర్ 09 ( నీలగిరి ఎక్స్ ప్రెస్స్

యాచారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు.. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని తమ పార్టీని ఫణంగా పెట్టి తెలంగాణ ప్రజలకు స్వరాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన పురస్కరించుకొని యాచారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు మరియు ఇబ్రహీంపట్నం మార్కెట్ డైరెక్టర్ మాస్కు నర్సింహ , ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ... మల్ మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి సమక్షంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, ఎన్ని రాజకీయ ప్రకంపనలు వచ్చినా అన్నింటినీ తట్టుకుని తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యమకారుల దశాబ్దాల ఆకాంక్షలను నెరవేర్చిన దేవత సోనియాగాంధీదే అని కొనియాడారు.



తల్లి సోనియమ్మ కృషితోనే అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం అయిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. సోనియా మీద అభిమానంతోనే, ఆమె త్యాగాలను గుర్తించి, తెలంగాణ ప్రజలు స్వరాష్ట్రాన్ని ఇచ్చారన్న గౌరవంతో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో అధికారం కట్టబెట్టారన్నారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ఇందిరమ్మను గుర్తుచేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని వివరించారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేయబడ్డ అన్ని వర్గాలను గుర్తించి సమ న్యాయం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కమిటి సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంకాల దాసు , రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మరియు డైరెక్టర్ గులాం అక్బర్ , రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలామోని రామకృష్ణ యాచారం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జయప్రకాశ్ , మరియు కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు సోషల్ వర్కర్ గుండ్లపల్లి మురళి , గొల్లపల్లి భాస్కర్ యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన హాజీపల్లి రోడ్డులో గురుకుల హాస్టల్ సంఘటన

- -హాస్టల్ నిర్వాహకులతోనే ... విద్యార్థికి తీవ్ర గాయాలు
- -ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్
- -మెరుగైన వైద్యం అందించాలని ఏఐఎస్ఎఫ్ నేతల డిమాండ్.
- -గుట్టు చప్పుడు కాకుండా హైదరాబాద్ ఆసుపత్రికి తరలింపు



షాద్ నగర్,డిసెంబర్ 09(నీలగిరి ఎక్స్ ప్రెస్):

విద్యాబుద్ధులు నేర్పి గొప్ప ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని కోటి ఆశలతో కలలు కంటున్న తల్లిదండ్రులకు అడి ఆశలే మిగిలాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన ప్రభుత్వ బాలికల హాస్టల్లో శుక్రవారం రాత్రి 11:30 సమయంలో రెండో అంతస్తు నుండి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాల పాలైన ఘటన హాజిపల్లి రోడ్ గిరిజన ప్రభుత్వ కళాశాల గృహము చోటుచేసుకుంది. యాజమాన్యం విషయం బయటికి పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించిన అనంతరం వెలుగులోకి వచ్చింది. గిరిజన ప్రభుత్వ బాలికల కళాశాల డిగ్రీ ఫైనల్ ఇయర్ పూజ అనే విద్యార్థి రెండో అంతస్తు నుండి రాత్రి 11 గంటల సమయం లో ప్రమాదవశాత్తు కింద పడిందని తోటి విద్యార్థులు పేర్కొన్నారు. గాయాల పాలైన విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో తల్లిదండ్రులు వెంటనే ప్రవేట్ ఆస్పత్రికి తరలించారు. రెండు కాళ్లు , వెన్నుముక విరిగిందని వైద్యులు నిర్ధారించారు. సర్జరీకి దాదాపు 8 లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పడంతో తల్లిదండ్రులు దిక్కుతోచని అయోమయస్థితిలోకి వెళ్లారు. పేదరికం వెంటాడుతుండడంతో గత్యంతరం లేక ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. హాస్టల్ వార్డుల నిర్లక్ష్య వైఖరి తోనే తమ కూతురికి స్థితి ఏర్పడిందని వాపోయారు. హాస్టల్ నిర్వాహకులు తమకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావడం లేదని చౌదర్ గూడా మండలం ముష్టిపల్లి తండా తల్లిదండ్రులు బుజ్జి బాయ్ బాబ్యా, విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం స్పందించి పూజ అనే విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్ సందర్శించడంతో ఈ తతంగమంతా వెలుగులోకి వచ్చింది.

## టీకా బండ్లను ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



రంగారెడ్డి, డిసెంబర్ 09 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

రంగారెడ్డి జిల్లా సమీకృత ప్రాంగణంలో, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మూడు సంచార ద్విచక్ర టీకా బండ్లను జెండా ఊపి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "ఈ టీకా బండ్ల ద్వారా పట్టణ మారుమూల బస్తీలలో, మురికివాడలలో, ప్రజారవాణా పాయింట్లు, జాతరలు వంటి ప్రాంతాలలో ఆరోగ్య సిబ్బంది చేరుకొని, నూటికి నూరు శాతం టీకాలు పిల్లలకు మరియు గర్భిణి స్త్రీలకు ఇవ్వడం జరుగుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. వేంకటేశ్వర్ రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. షేబా హయల్, డిప్యూటీ డీఎం హెచ్ఓ డా.రాకేష్, డీ.పీ.వో అక్రమ్, మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీగా పతనమైన టమాట ధర.. కిలో ఒక్క రూపాయి



కర్నూలు, డిసెంబర్ 9 (నీలగిరి ఎక్స్ప్రెస్)

నిన్న మొన్నటి దాకా ఆకాశాన్నంటిన టమాట ధర సోమవారం భారీగా పతనమైంది. మార్కెట్‌లో కిలో రూ. 20 నుంచి రూ. 30 వరకు ఉన్న టమాట ధర కర్నూలు జిల్లాలోని పత్తికొండ మార్కెట్‌లో ఒక్కసారిగా కిలో టమాటా ధర ఒక్క రూపాయికి పడిపోయింది. టమాట రైతులు ఈ పరిస్థితిని తట్టుకోలేక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులు, కిరాయిలు, కనీసం కూలి డబ్బులు కూడా రావడం లేదంటూ వారు ఆవేదన చెందుతున్నారు. ఈ దుస్థితి నుంచి బయటపడేందుకు తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలి.

–రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు



**రంగారెడ్డి, డిసెంబర్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఒక సంవత్సరం అయ్యి అంగరంగ వైభవంగా సంబరాలు జరుపుకుంటుంటే కళ్ళ మంటతో భారత రాష్ట్ర సమితి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చెయ్యడం మానుకోవాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. సోమవారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ తల్లి విగ్రహంపై అనవసర రాద్ధాంతం తగదని 10 సంవత్సరాలుగా పరిపాలించి తెలంగాణను దోచుకుని తిన్న భారత రాష్ట్ర సమితి నాయకులు తెలంగాణ పరిపాలన కేంద్రం సచివాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన తెలంగాణను ప్రతిబింబించేటట్లు "తల్లి" విగ్రహాన్ని ప్రతిష్టిస్తుంటే ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాలలో భారత రాష్ట్ర సమితి చేయలేనిది ఒక్క సంవత్సరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారంలోకి వచ్చే సంవత్సరంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని ఇక రెండవ సంవత్సరంలో అభివృద్ధిలో వేగం పెంచుతామనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. అధికారం కోల్పోవడంతో భారత రాష్ట్ర సమితి నాయకులకు దిక్కుతో పని స్థితిలో ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని లా అండ్ ఆర్డర్ దెబ్బ తినేలా రెచ్చగొట్టే విధంగా భారత రాష్ట్ర సమితి నాయకులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నాడు బెడ్ రూమ్ తలుపులు బద్దలు కొట్టి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి రేవంత్ రెడ్డిని అరెస్టు చేయలేదా? అని ప్రశ్నించారు. భారత రాష్ట్ర సమితి నాయకుల దొంగ వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. మాజీ మంత్రులు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని వారి ఆటలు సాగనీయమని హెచ్చరించారు. ప్రతిసారి అనవసరంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం మానుకోవాలని ఉద్బోధించారు. మూసీ నది పునర్జీవనం పై విమర్శలు మానుకోవాలని లేకపోతే నల్లగొండ జిల్లా ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఏడాది అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటే తోకముడిచిన భారత రాష్ట్ర సమితి నాయకులు 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులకు ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన రాలేదని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారని 10 సంవత్సరాల భారత రాష్ట్ర సమితి పాలనలో చేయలేని పనులను సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు .రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఇంకా రెట్టింపు వేగంతో మరిన్ని అభివృద్ధి పనులు రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభమవుతాయని శ్రీనివాసరావు అన్నారు. అసలైన తెలంగాణ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తున్న సమయంలో విమర్శలు చేయడం తగదని ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహం పై రాద్ధాంతం మానుకోవాలి అని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం బేషజాలకు పోకుండా ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ను తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు సగౌరవంగా ఆహ్వానించి గౌరవించిందని ఆ గౌరవం నిలుపుకొని విగ్రహావిష్కరణకు హాజరు కావాలని సూచించారు. లేకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. సంవత్సర పాలనపై భారత రాష్ట్ర సమితి నాయకులు చర్చకు సిద్ధమా? అని సవాలు విసిరారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో వేగంగా ముందుకు వెళుతుందని వివరించారు. అధికారం కోల్పోవడంతో ప్రతి చిన్న విషయాన్ని పెద్దగా చేస్తూ అవాకులు చెవాకులు పేలుతూ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దెబ్బ తినేలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు మంత్రి హోదాలో పనిచేసిన ఒక మంత్రి సంవత్సర పాలనపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడడం హాస్యాస్పదమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరింత హుందాగా వ్యవహరించాలని కోరారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన పాలన అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజలకు కట్టుబడి బాధ్యతగా వ్యవహరించాలని ప్రభుత్వానికి మంచి చెడు సూచనలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం కాంగ్రెస్ పార్టీని విమర్శించడం భారత రాష్ట్ర సమితి నాయకులు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. పోలీసు రాజ్యం నడుస్తుంది అంటున్న టిఆర్ఎస్ నాయకులు నాడు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి బెడ్రూం తలుపులు పలగొట్టలేదా అని మండిపడ్డారు. ఇకనైనా మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడాలని ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకొని ప్రధాన ప్రతిపక్షంగా మరింత హుందాగా బాధ్యతగా సద్విమర్శలు చేయాలని తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని వక్కలంక శ్రీనివాసరావు ఆకాంక్షించారు.

## విహెచ్ అధ్వర్యం లో గాంధీ భవన్‌లో ఘనంగా సోనియాగాంధీ 79వ జన్మదినోత్సవ వేడుకలు.





**హైదరాబాద్, డిసెంబర్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** గాంధీ భవన్‌లో ఘనంగా సోనియాగాంధీ 79వ జన్మదినోత్సవ వేడుకలు జరిగాయి. మాజీ ఎంపీ హనుమంత రావు భారీ కేక్ ను కట్ చేసి కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్, సాట్ చైర్మన్ శివసేనారెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, వికలాంగుల కార్పొరేషన చైర్మన్ వీరయ్య ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, టిపిసిసి కార్యదర్శిలు శంభుల శ్రీకాంత్ గౌడ్, అప్సర్ యూసుఫ్ జై, ఆది అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## హైవేల పక్కనే ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జాతీయ రహదారులను ఆనుకుని ఎలక్ట్రిక్ వాహనాల (ఈవి) ఛార్జింగ్ స్టేషన్లు నెలకొల్పే ప్రణాళికను వేగవంతం చేయాలని జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ (ఎన్‌ఎచ్ఏఐ) నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన 'ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్–2024' కార్యక్రమం కింద ఈ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనుంది. దేశంలో విద్యుత్ వాహనాలను ప్రోత్సహించే దిశగా మౌలిక సదుపాయాల వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ఎన్‌ఎచ్ఏఐ ఇప్పటికే పెట్రోలియం మంత్రిత్వ శాఖతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమం ద్వారా, హైవేల పక్కనే ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ వాహనాల వినియోగం మరింత విస్తరించనుంది.

## నషాముక్త భారత్ మరియు ప్లాస్టిక్ రహిత సమాజ కార్యక్రమం.

–ıకార్యక్రమం నిర్వహించిన విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్




**షాద్ నగర్,డిసెంబర్ 09(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నశాముక్త భారత్ మరియు ప్లాస్టిక్ నిషేధ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా షాద్ నగర్ పట్టణ సి.ఐ విజయ్ కుమార్ గారు, ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్, ఎస్.ఐ సుశీల, విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సేవా ప్రముఖ్ బండారు రమేష్, ఆర్.ఎస్.ఎస్. రాష్ట్ర సేవా ప్రముఖ్ శివశంకర్ గారు, ఆర్ఎస్ఎస్ కమలాకర్, బజరంగ్ దళ్ విభాగ్ సంయోజక్ గూడెం రమేష్, జిల్లా సురక్ష ప్రముఖ్ ప్యాట వంశీ మాట్లాడుతూ యువత డ్రగ్స్, మత్తు పానీయాలకు, ధూమపానాలకు ఎలాంటి చెడు అలవాట్లకు అలవాటు కాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు వివరించారు ట్రాఫిక్ సి.ఐ విజయ్ కుమార్ ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించాలి అని సూచించారు. అలాగే సమాజ అభివృద్ధికి పాటుపడాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో షాద్ నగర్ లోని ఇంటర్మీడియట్ కళాశాలలు విజేత, విశ్వభారతి, విజ్ఞాన్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి బాలబ్రహ్మ చారి, ఆకుల మల్లికార్జున బజరంగ దళ్ ప్రఖండ సంయోజక్ రోలు గిరి, విశ్వహిందూ పరిషత్ షాద్ నగర్ అధ్యక్షులు ఎముల సందీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి హృషీకేష్, షాద్ నగర్ బజరంగ్ దళ్ సంయోజక్ వినయ్, కార్యకర్తలు కుర్వగడ్డ భాను, దిలీప్, సురేష్ పవన్, చరణ్, జానంపేట చరణ్, కళాశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర సోనియా గాంధీ జయంతి,పాలాభిషేకం.



**సోమాజిగూడ, డిసెంబర్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పది సంవత్సరాలు కొట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చుకొని ఇవాల్టికి ఒక సంవత్సరం సందర్భంగా తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా సోమాజిగూడ డివిజన్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర సోనియా గాంధీ విగ్రహం రేవంత్ రెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ డివిజన్ అధ్యక్షులు నారికెల నరేష్, తెలంగాణ రాష్ట్ర యువజన ట్రాంజెండర్ సూర్య చందర్, విష్ణు, ఇబ్రహీం, సోమాజిగూడ యువజన కాంగ్రెస్ పార్టీ నాగరాజు, సుభాష్, దినేష్, మనోహర్, దీపక్, మరియు ఇతర నాయకులు ఉన్నారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా సందర్భంగా గాంధీ భవన్ లో జన్మదిన వేడుకలు.



**హైదరాబాద్, డిసెంబరు 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** గాంధీభవనంలో తెలంగాణ ప్రదాత శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు గాంధీభవనంలో ఏర్పాటు చేశారు. అనంతరం రక్తదానం శిబిరాన్ని ఆ విధంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రారంబించారు. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్, ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత శ్రీమతి సోనియా జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదానం శబిరాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. తెలంగాణ కోసం ఎంతోమంది విద్యార్థుల బలిదానాలు అవుతుంటే అది చూడలేక మన తల్లి సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఖైరతాబాద్ జనరల్ సెక్రెటరీ శ్యాంసుందర్ నాయుడు, ఖైరతాబాద్ ఆర్గనైజర్ సెక్రెటరీ మచ్చుల విష్ణు, బైండ్ల. శ్రీనివాస్, జగదీష్ విశ్వనాథ్, ప్రస్తుతం ఉన్నారు.

## రైల్వే మంత్రితో సమావేశమైన ఎంపీలు వద్దిరాజు, కేఆర్, దీవకొండలు.



**న్యూఢిల్లీ,డిసెంబర్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, విప్ దీవకొండ దామోదర్ రావులు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో సమావేశమయ్యారు. ఎంపీలు సోమవారం పార్లమెంట్ ప్రాంగణంలో ఆయన ఛాంబర్ సిద్ధిపేట, ఖమ్మం జిల్లాలకు సంబంధించిన రైల్వే సౌకర్యాల గురించి వినతిపత్రం ఏర్పాటు చేశారు. మనోహరాబాద్ – కొత్తపల్లి మార్గంలో చిన్న కొండూరు వద్ద రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయవలసి ఉంది, ఇది స్థానిక ప్రయాణీకులకు మాత్రమే కాకుండా పర్యాటకులకు, సిద్ధిపేట ప్రాంత ఆర్థిక స్థితికి దోహదపడుతుందని సూచిస్తుంది. గయ–చెన్నై ఎక్స్ ప్రెస్ (12389/12390) రైలు జిల్లా కేంద్రం ఖమ్మంలో ఆగే విధంగా సూచించివ్వాల్సిందిగా విజ్ఞప్తి. బెల్గాం–మణుగూరు మధ్య నడిచే ఎక్స్ ప్రెస్ (07335/07336) రైలును వారంలో నాలుగు రోజులు కాకుండా అన్ని రోజులు నడిపే విధంగా నిర్ణయం తీసుకోవాల్సిందిగా ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావులు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరుతున్నారు. కోవిడ్ సమయంలో నిలిపేసిన డోర్నకల్ – భద్రాచలం రోడ్ (57145/57146) రైలును తిరిగి ప్రారంభించాల్సిందిగా వినతిపత్రంలో పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా గాంధీపురం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల 10 గ్రామాల ప్రయాణికులకు అందుబాటులో ఉందని, ఇక్కడ ప్లాట్ ఫారం ఎత్తు పెంచడం ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాలని ఎంపీలు వద్దిరాజు, కేఆర్, దీవకొండలు అశ్వినీ వైష్ణవ్‌ను పరిశీలించి, వినతిపత్రాన్ని రైల్వే మంత్రి సావధానంగా చదివి, సానుకూలంగా స్పందించారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై సత్వరమే పరిష్కరించాలి

–జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



**రంగారెడ్డి, డిసెంబర్ 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ, వాటిని సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సమవేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీతతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి" అన్నారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 52 ఫిర్యాదులు అందగా, వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

-హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**షాద్ నగర్,డిసెంబర్ 09(నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సోనియా గాంధీ 79 వ జన్మ దిన వేడుకలను షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే, మాట్లాడుతూ...సోనియా గాంధీ నిస్వార్థ నాయకురాలు, అబివృద్ధి,ప్రజల స్వేచ్ఛ,సంక్షేమమే ధ్యేయంతో పని చేశారని పేర్కొన్నారు.65 యేళ్ళ తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేశారని తెలిపారు.సోనియాగాంధీ జన్మదినం రోజే గతంలో తెలంగాణ ప్రకటన వచ్చిందని ,ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ అద్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య, కొందుర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఫరూఖ్ నగర్ మండల అద్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బాలరాజు గౌడ్, సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, బసవేశ్వర్, శ్రీనివాస్ యాదవ్, మురళీ మనోహర్, కృష్ణా రెడ్డి, ముబారాక్ అలీ ఖాన్, తుపాకుల శేఖర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదవాలి

-సిఐ కృష్ణంరాజు



**యాచారం డిసెంబర్ 09 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండలం నక్కర్త మేడిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కు హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సీఐ కృష్ణంరాజు ఉచితంగా నోట్ పుస్తకాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థుల కు సూచించారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే విద్యాను కష్టపడి చదువుకోవాలని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోలేని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సిఐ కృష్ణంరాజు అన్నారు.... విద్యార్థుల తో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు ఉపాద్యాయులు ఉన్నారు.

# పదవుల కోసం కాకుండా పార్టీ కోసం పనిచేసిన నేత సోనియా గాంధీ



**వనపర్తి, డిసెంబర్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ, పదవుల కోసం కాకుండా పార్టీ కోసం పని చేసిన మహానేత సోనియా గాంధీ అని వనపర్తి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్ అన్నారు. సోమవారం చందాపూర్ గ్రామంలో సోనియా గాంధీ 78వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేకు కట్ చేశారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడంలో సోనియా గాంధీ కీలక పాత్ర పోషించి రాష్ట్రం ఏర్పాటుచేసిన ఘనత ఆమెదని అన్నారు. తెలంగాణ ప్రజలు ఆమెకు ఎప్పుడూ రుణపడి ఉంటారని పేర్కొన్నారు. పదవులు ఆశించకుండా పార్టీ కోసం పనిచేసిన సోనియా గాంధీ జీవితకాలం ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షులు ఎన్. గోపాల్, వెంకట్ రెడ్డి, చిరంజీవి, రాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో మంత్రి కుర్చీలో బీజేపీ ఎమ్మెల్యే కూర్చొని నిరసన

**హైదరాబాద్, డిసెంబర్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అసెంబ్లీ సమావేశాల్లో ఓ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి మంత్రి కుర్చీలో కూర్చొని తన నిరసనను వ్యక్తం చేశారు.

**"నా బాధ అర్థం చేసుకోండి":** "మీరే కూర్చునే కుర్చీలో నేను కూర్చుంటే మీకు ఎంత బాధ కలుగుతుందో, అదే విధంగా కామారెడ్డి నియోజకవర్గంలో నాకు కూడా అదే పరిస్థితి ఎదురవుతోంది" అని ప్రభుత్వానికి మందలించారు. నియోజకవర్గంలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాల్లో తనకు సమాచారం ఇవ్వకుండా, కేవలం కాంగ్రెస్ నేతలను మాత్రమే ఆహ్వానిస్తుండటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రోటోకాల్ ఉల్లంఘనపై మండిపాటు:** 'అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడం వల్ల ఎమ్మెల్యేగా నాకు ఇవ్వాల్సిన గౌరవం దూరమవుతోంది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పరిష్కారం లేకపోవడం బాధాకరం," అని వెంకటరమణారెడ్డి అన్నారు.




**మంత్రుల కుర్చీలో కూర్చున్న ఎమ్మెల్యే:** అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు పక్కన ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుర్చీలో ఆయన కూర్చోగా, సభలో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. "ప్రోటోకాల్ పాటించకపోతే ప్రజాప్రతినిధుల గౌరవం దెబ్బతింటుంది. ఆ గౌరవాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానికి ఉంది," అని వెంకటరమణారెడ్డి అన్నారు.

**ప్రభుత్వ స్పందన:** ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, "అసెంబ్లీలో ఇలా ప్రవర్తించడం అనుచితం. మీ సమస్యలను చర్చ ద్వారా పరిష్కరించుకోవచ్చు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించేందుకు సిద్ధంగా ఉంది," అని అన్నారు.

**సమాజంలో చర్చ:** ఈ ఘటన రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. బీజేపీ నాయకత్వం తమ ఎమ్మెల్యేకు మద్దతు తెలిపి, ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. అధికార పార్టీ నేతలు మాత్రం ఈ చర్యను అసెంబ్లీ సాంప్రదాయాలకు విరుద్ధమని పేర్కొన్నారు.

కామారెడ్డి ఎమ్మెల్యే చేసిన ఈ వినూత్న నిరసన ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# ఎంపీ వద్దిరాజు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ తదితరులతో కలిసి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో



**న్యూఢిల్లీ, డిసెంబర్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ తదితరులతో కలిసి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో భేటీ అయ్యారు. ఢిల్లీలోని రైల్ భవన్ లో సోమవారం సాయంత్రం వారు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు.తమ తెలంగాణలోని రైల్వే ప్రధాన కూడలి ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాల్సిందిగా కోరారు.తమ బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఉద్యమ కాలం నుంచి ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ లు గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల ఈ న్యాయమైన డిమాండ్స్ గురించి కేసీఆర్ పలుమార్లు ప్రధాని నరేంద్ర మోడీ, సంబంధిత మంత్రులను కలిసి కోరడం, లేఖలు రాయడం జరిగిందని వివరించారు. కోచ్ ఫ్యాక్టరీ 50ఏండ్ల కల అని, ఇది కలగానే మిగిలిపోకుండా ఈ విషయమై తక్షణమే సుస్పష్టమైన ప్రకటన చేయాల్సిందిగా, కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాల్సిందిగా రవిచంద్ర, వినయ్ భాస్కర్ లు అశ్వినీ వైష్ణవ్ కు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సందర్భాలలో కోచ్ ఫ్యాక్టరీని ఖాజీపేటలో కాకుండా పంజాబ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలలో ఏర్పాటు చేసి తెలంగాణకు అన్యాయం చేయడాన్ని వారు రైల్వే మంత్రి దృష్టికి తెచ్చారు. ఇప్పుడు అదే మాదిరిగా కాకుండా ఖాజీపేటలో ఏర్పాటు చేసేందుకు వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని నిధులు విడుదల చేయాల్సిందిగా వద్దిరాజు,దాస్యం తదితరులు రైల్వే మంత్రిని కోరారు. ఖాజీపేటలో నెలకొల్పనున్న ఫ్యాక్టరీలో ఏ తరహా కోచ్ లను తయారు చేయనున్నారో, అవి గూడ్స్, ప్యాసింజర్, వందేభారత్, ఏసీ బోగీలలో ఎటువంటివి తయారు చేస్తారో స్పష్టతనివ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా కోచ్ ఫ్యాక్టరీ ఉద్యోగాలలో 60శాతం స్థానికులకే ఇవ్వాలని, ఖాజీపేటను డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని, చిరు వ్యాపారులకు ప్రత్యేక జోన్స్ కేటాయించాలని, ప్రయాణీకుల సౌకర్యార్థం ఆటో స్టాండ్ ను దూరంగా కాకుండా స్టేషన్ కు సమీపాన ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ లు బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్ రావు, ఎన్.రమేష్, శంకర్, అప్జల్, దశరథ్, అశోక్, జీ.శ్రీను, వినయ్ తదితరులతో కలిసి అశ్వినీ వైష్ణవ్ ను శాలువాతో సత్కరించారు. వినతిపత్రాన్ని మంత్రి సావధానంగా చదివి సానుకూలంగా స్పందించారు.

# కృష్ణయ్య రాజ్యసభ నామినేషన్‌పై బీజేపీ శ్రేణుల్లో అసహనం

**హైదరాబాద్, డిసెంబర్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీజేపీ ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఆర్. కృష్ణయ్యను అభ్యర్థిగా ప్రకటించడం పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది. పార్టీ కోసం కృషి చేయని వారు, హిందుత్వ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిని ఎలా నామినేట్ చేస్తారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**పార్టీ కార్యకర్తల అసంతృప్తి:**
బీజేపీ కార్యకర్తలు తమ అసహనాన్ని బహిరంగంగా వ్యక్తం చేస్తున్నారు. "40 సంవత్సరాలు పార్టీ కోసం పని చేసిన నేతలకు గుర్తింపు ఇవ్వకుండా, పార్టీకి సంబంధం లేకుండా ఉన్నవారిని ఎంపిక చేయడం అర్థరహితం" అని మండిపడుతున్నారు. ముఖ్యంగా, బీజేపీ తరఫున గత ఆరు ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన తెలంగాణకు చెందిన అచారి లాంటి నేతలను పక్కన పెట్టడం సీనియర్ కార్యకర్తలకు కోపం తెప్పిస్తోంది.

**సిద్ధాంతాలకు భంగం:**
పార్టీ నిర్ణయం పార్టీ సిద్ధాంతాలకు భంగం కలిగించేలా ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు. "ఇలాంటి నిర్ణయాలు బీజేపీపై ప్రజల నమ్మకాన్ని తగ్గిస్తాయి. నాయకత్వం పునరాలోచన చేయకుంటే, పార్టీలో అసంతృప్తి మరింత పెరిగే ప్రమాదం ఉంది" అని కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

**-నెటిజన్ల విమర్శలు:**



రాజ్యసభ అభ్యర్థిత్వ ప్రకటన తర్వాత నెటిజన్లు కూడా సోషల్ మీడియాలో తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. "పార్టీ మతిమరచిందా? గాడి తప్పిందా?" అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. బీజేపీ ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, కార్యకర్తల అసహనం మరింతగా బహిర్గతమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**-కృష్ణయ్యపై విమర్శలు:**
ఒకప్పుడు బీసీ హక్కుల కోసం పోరాడిన ఆర్. కృష్ణయ్య బీజేపీ నామినేషన్ పొందడం పలువురికి ఆశ్చర్యం కలిగించింది. బీసీ వర్గాలకు మద్దతు పెంచడమే ఈ వ్యూహం వెనుక ఉద్దేశమని బీజేపీ వర్గాలు చెబుతున్నా, ఇది కార్యకర్తలలో అసంతృప్తిని సృష్టించింది.

**-పరిణామాలపై ఆందోళన:**
ఇప్పటికైనా పార్టీ అగ్రనేతలు ఈ వివాదాన్ని అర్థం చేసుకొని, కార్యకర్తల అసంతృప్తిని తీర్చేందుకు చర్చలు జరుపుతారని ఆశించాలి. కృష్ణయ్య నామినేషన్‌పై వస్తున్న విమర్శలు పార్టీ నాయకత్వాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో చూడాల్సి ఉంది.